1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ

SHANMUKHAVELUGU

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers — THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 14 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 14 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE :14 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 14 January 2026 PAGES : 8 PRICE : 3/-


## జాతి నిర్మాణంలో జెన్-జీ ముందంజ: మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 13)

అపార సృజనాత్మకత, వినూత్న ఆలోచనలు జెన్-జీ సొంతమని, అమేయ శక్తి, సంకల్ప బలం వారిలో ఉందని, జాతి నిర్మాణంలో వారు ముందు వరుసలో ఉన్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యువత, స్టార్టప్ విప్లవాలపై దృష్టి పెడుతూ కేంద్ర ప్రభుత్వం విజయవంతమైన పథకాలను తీసుకొచ్చిందని, అవి దేశానికి ఒక సరికొత్త ఊపును అందించాయని తెలిపారు.

దిల్లీలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (వీబీవైఎల్డీ) ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. దేశ, విదేశాలకు చెందిన యువతీయువకులతో ఆయన సంభాషించారు. అనంతరం వారినుద్దేశించి ప్రసంగించారు.

'ఏటా జనవరి 12వ తేదీన స్వామీ వివేకానందను గుర్తు చేసుకుంటూ జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకొంటున్నాం. ఆయన నుంచి స్ఫూర్తి పొందే -మిగతా 2లో

## ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు: ట్రంప్ కీలక నిర్ణయం




(షణ్ముఖ వెలుగు,ఢిలీ,జనవరి 13)

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ఇరాన్‌కు పిడుగులాంటి వార్త. రెండు వారాలకు పైగా పౌరులు వీధుల్లో తీవ్ర నిరసనలు కొనసాగిస్తున్న వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌తో వాణిజ్యం జరిపే అన్ని దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు చేశారు. ఇరాన్‌తో ఎక్కువగా వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, -మిగతా 2లో

## సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉండాలి: సీఎం చంద్రబాబు ఆదేశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 13)



కాకినాడ జిల్లా సార్లంకపల్లెలో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రులు, అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సంక్రాంతి పండుగ సమయంలో ఈ అగ్నిప్రమాదం విషాదాన్ని తెచ్చిందన్నారు. గ్రామంలో ఉన్న 38 తాటాకు ఇళ్లు కాలిపోయాయని.. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అందిస్తున్న సాయాన్ని హోంమంత్రి అనిత, ఇతర అధికారులు ఆయనకు వివరించారు. తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి రూ.25వేల నగదు అందజేస్తున్నామని తెలిపారు. ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి -మిగతా 2లో

# పని చేయకపోతే పోస్టింగ్ ఇవ్వం

**ఒకరిద్దరికి అలా చేస్తే మిగిలినవారికి చురుకు వస్తుంది**

**నిధులున్నా ఎందుకు ఖర్చు చేయరు?**

**అధికారులపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

**ఫిబ్రవరి నెలకే బడ్జెట్ పూర్తి చేద్దామని సూచన**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 13)

'అందుబాటులో ఉన్న నిధులు ఖర్చు చేయకపోవడం చాలా సీరియస్ విషయం. తీరు మార్చుకోకపోతే ఒకరిద్దరు అధికారులకు పోస్టింగు ఇవ్వం. అప్పుడు మిగిలిన వాళ్లకు తెలిసొస్తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను హెచ్చరించారు. సచివాలయంలో సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ల సదస్సు సందర్భంగా కేంద్ర ప్రాయోజిత పథకాలు, రెవెన్యూ




రాబడి తదితర అంశాలపై చర్చలో సీఎం ఈ విషయమై సీరియస్ అయ్యారు. 'నిధులు ఖర్చు పెట్టాలని కలెక్టర్ల సదస్సులో లక్ష్యాలు విధించాం. ఏమైనా మార్పు వచ్చిందా' అని ముఖ్యమంత్రి ఆర్థికశాఖ కార్యదర్శి రోనాల్డ్ రాస్‌ను ప్రశ్నించారు. కొంత మార్పు ఉందని పేర్కొన్న ఆయన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో -మిగతా 2లో

## అమరావతి విషయంలో జగన్‌కు అవగాహన లేదు: ధూళిపాళ్ల నరేంద్ర



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 13)

గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మంగళవారం ప్రారంభించారు. గ్రామంలో రూ.86.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్టీ కాలనీకి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. చెరువు వద్ద రూ.20 లక్షలతో నిర్మించిన వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "తెలుగుదేశం పార్టీకి సానుకూలంగా ఉన్న గ్రామాల్లో గత వైకాపా -మిగతా 2లో

## 'ఆన్‌లైన్' పరిష్కారంలో ఎస్పీల వెనకబాటు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 13)

శాంతిభద్రతల నిర్వహణలో ఎస్పీలు చురుగ్గా ఉంటున్నా పాలనలో అంత చొరవ కనిపించడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. గత నెలలో కలెక్టర్ల సదస్సులో చెప్పినా ఆన్‌లైన్ దస్త్రాల పరిష్కారంలో మూడు జిల్లాల ఎస్పీలు మినహా మిగిలినవారు శ్రద్ధ పెట్టడం లేదని అసంతృప్తి వెలిబుచ్చారు. ప్రభుత్వ సేవల్లో సంతృప్తశాతం పెరగకపోతే అక్కడి కలెక్టర్, ఎస్పీల వైఫల్యమే అవుతుందని హెచ్చరించారు.

'అవసరమైతే ఈ నెల నుంచే ఆకస్మిక తనిఖీలు చేస్తాం. మంత్రులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలి. సమస్యలంటే పరిష్కరించాలి' అని నిర్దేశించారు. పబ్లిక్ పర్‌సెప్షన్ నమోదులో ఏమైనా తేడాలుంటే తమ దృష్టికి తెస్తే సరిదిద్దుతామన్నారు. శాఖాధిపతుల సమావేశంలో భాగంగా సీఎం ఆర్టీజీఎస్, ఎవేర్, పబ్లిక్ పర్‌సెప్షన్, ఆన్‌లైన్ దస్త్రాల -మిగతా 2లో

## కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇచ్చినట్లే పోలవరం-నల్లమలసాగర్‌కూ అనుమతి ఇవ్వాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 13)

'రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు ఎలా అనుమతి ఇచ్చారో అదే తరహాలో పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుకూ అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నాం. సముద్రంలో కలిసిపోయే జలాలనే వాడుకుంటాం. ఉభయ తెలుగు రాష్ట్రాలు బాగుండాలని మొదటి నుంచి కోరుకుంటున్నాం. అపోహలు విడనాడి ఇప్పటికైనా సహకరించాలి' అని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలంగాణను కోరారు. పోలవరం-నల్లమలసాగర్ అనుసంధానంపై సుప్రీంకోర్టులో వేసిన రిట్ పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకున్న నేపథ్యంలో మంత్రి



మాట్లాడారు.'ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం లేదని మొదటి నుంచి మేం చెబుతూనే ఉన్నాం. గత 50 ఏళ్లలో గోదావరి నుంచి 1.53 లక్షల టీఎంసీలు సముద్రంలో కలిశాయి. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చారు. అలా మా ప్రాజెక్టుకూ అనుమతి ఇవ్వాలనే మా డిమాండ్ సహేతుకమైంది. గోదావరిలో నీళ్లు ఉన్నందునే ఆ రోజు కాళేశ్వరం నిర్మిస్తున్నా మేం సహకరించాం. పోలవరం-నల్లమలసాగర్ వల్ల తెలంగాణకూ నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుంది' అని మంత్రి నిమ్మల పేర్కొన్నారు.

## పోలవరం-నల్లమలసాగర్‌పై... రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 13)

పోలవరం-నల్లమలసాగర్ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్ట్‌కు సీడబ్ల్యూసీ ఆమోదం తెలపకముందే ఆ ప్రాజెక్టు డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించడాన్ని సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం స్పష్టంచేసింది. "ప్రాథమికంగా ఈ రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేకపోవడంతో దానిపై విచారణను



ముగిస్తున్నాం. అదే సమయంలో ఈ పిటిషన్‌లో పేర్కొన్న అన్ని అంశాలపై చట్టప్రకారం తగిన పరిష్కారాలు ఎంచుకోవడానికి పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తున్నాం" అని ధర్మాసనం తన ఉత్తర్వుల్లో పేర్కొంది. పిటిషన్‌పై ఈ నెల 5న విచారించినప్పుడే సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం దాని విచారణార్హతపై అనుమానం వ్యక్తంచేసింది.

కావాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించింది. ఆ సూచనను పరిశీలించి అభిప్రాయం చెప్పడానికి వారం రోజుల గడువు ఇవ్వాలని -మిగతా 2లో

## భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత... కేంద్ర ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యం

**కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపిన నెట్‌ఫ్లిక్స్**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 13)

భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ కార్యాలయం, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కలిసి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌తో కీలక భాగస్వామ్యం




కుదుర్చుకున్నాయి. 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తికి అనుగుణంగా 'ఇన్‌స్పైరింగ్ ఇన్నోవేటర్స్ - నయే భారత్ కీ నయా పెహచాన్' పేరుతో ఒక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని మంగళవారం సంయుక్తంగా ప్రారంభించాయి. కథల ద్వారా నైపుణ్యాలను, స్టార్టప్‌లను ప్రోత్సహించి దేశంలో ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.ఈ కార్యక్రమం కింద, సామాజిక ప్రయోజనం లక్ష్యంగా పనిచేస్తున్న 8 భారతీయ స్టార్టప్‌లను పీఎస్ఏ కార్యాలయం ఎంపిక చేసింది. ఈ స్టార్టప్‌ల విజయగాథలను దేశంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, సత్యజిత్ రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ సహా 8 ప్రతిష్ఠాత్మక -మిగతా 2లో

## సార్లంకపల్లె గ్రామం అగ్నికి ఆహుతి కావడంపై జగన్ దిగ్భ్రాంతి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 13)

కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంకపల్లె అగ్ని ప్రమాదంపై వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ గిరిజన గ్రామంలో 38 పూరిళ్లు దగ్ధం కావడం కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షణాల్లో ఊరంతా భస్మీపటలం కావడం విచారకరమని అన్నారు.



బాధితులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అండగా నిలవాలని... వారికి వసతి, ఆహారం అందించాలని సూచించారు. తక్షణ సాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని, కొత్త ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. కొత్త ఇళ్లు నిర్మించి ఇచ్చేంత వరకు వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. -మిగతా 2లో

# పని చేయకపోతే పోస్టింగ్ ఇవ్వం

శాఖల లక్ష్యాలు, సాధన, ఎన్ని నిధులుంటే ఎన్ని ఖర్చు చేశారు తదితర అంశాలను విశ్లేషించి చెప్పారు. సీఎం వాటిని ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ ఒక్కో కార్యదర్శిని ప్రశ్నించారు. కొందరు అధికారులు బిల్లులు అప్‌లోడ్ అయ్యాయని, మరికొందరు బడ్జెట్ విడుదల ఉత్తర్వులు తాజాగా వచ్చాయని ఇలా బదులిచ్చారు.

ఒక పథకానికి సంబంధించి విద్యాశాఖ నుంచి డేటా రావాలని ఆర్థిక శాఖ అధికారులు చెబితే.. తాము పంపామని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. తమకు రాలేదని ఆర్థికశాఖ అధికారులు అనడంతో సీఎం మండిపడ్డారు. 'మూడు నెలలకోసారి కలెక్టర్ల సదస్సు నిర్వహిస్తుంటే పట్టించుకోవడం లేదు. అందుకని ప్రతి నెలా నిర్వహించాలనుకుంటున్నా. ఇప్పుడు వారం వారం సమావేశాలు పెడితే తప్ప ఇలాంటి సమస్యలు పరిష్కారం కావేమో' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. పురపాలకశాఖలో కేంద్ర నిధులు ఖర్చు చేయని అంశాన్ని సీఎం ప్రస్తావించారు. 'నారాయణ గారూ చూడండి (మంత్రిని ఉద్దేశించి), మీ కార్యదర్శి మీరూ కలిసి ఏం చేయాలో ఆలోచించండి' అని అన్నారు. హోం శాఖకు సంబంధించి కేంద్ర పథకాల నిధులు ఖర్చు చేయలేదని రెండు సందర్భాల్లో చర్చకు వచ్చింది. 'డీజీపీ గారు డబ్బుల్లేవంటారు. ఉన్న నిధులేమో ఖర్చు పెట్టరు' అని సీఎం ఆక్షేపించారు. మా ఖాతాకు నిధులు రాలేదని డీజీపీ అంటే.. ఇప్పటికే మీ ఖాతాకు చేరాయని ఆర్థికశాఖ అధికారులు జవాబిచ్చారు.

**బ్లేమ్ గేమ్ వద్దు..**

'ఏవో వాదనలు వినిపించి సర్దుబాటు చేయడం కాదు. ఫలితాలు కావాలి. అవి సాధించి వచ్చి మాట్లాడండి. బ్లేమ్ గేమ్ వద్దు. ఒకరిపై ఒకరు నెపం నెట్టుకునే రోజులు పోయాయి' అని ముఖ్యమంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆర్థికశాఖ అధికారులతో సమస్యలుంటే అక్కడ, దిల్లీలో కేంద్ర శాఖలతో సమస్యలు ఉంటే అక్కడ మాట్లాడుకోవాలి. నాతో (ముఖ్యమంత్రి కార్యాలయంతో) సమస్య ఉంటే వచ్చి మాట్లాడండి' అని తేల్చిచెప్పారు.

**జీఎస్‌డీపీకి తగ్గట్టు రాబడి ఎందుకు లేదు?**

'రాష్ట్రంలో జీఎస్‌డీపీ పెరిగినప్పుడు ప్రజల ఆర్థికశక్తి పెరుగుతుంది. కొనుగోళ్లు పెరుగుతాయి. ఆ ప్రభావం కనిపించకపోతే ఎందుకు లేదో విశ్లేషించాలి. లోపం ఎక్కడుందో గమనించి, సరిదిద్దాలి. వ్యాపారం నీతిగా జరిగేలా చూడాలి. ఆదాయం ఇందుకు తగ్గింది, ఇందుకు పెరిగిందని అధికారులు ఏదో ఒక జస్టిఫికేషన్ ఇచ్చేస్తే ప్రయోజనం లేదు. పనితీరు మెరుగుపడాలి. పన్నులు, ఆర్థిక కార్యకలాపాలు ఒకేలా ఉన్నా.. ఒక శాఖ రాబడి పెరిగితే మరో శాఖలో తగ్గింది. అంటే ఆ శాఖలో ఎక్కడో సమస్య ఉన్నట్లు అర్థం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**మార్చి 15 కల్లా దిల్లీ వెళ్లి నిధులు తెచ్చుకుందాం**

'ఫిబ్రవరిలోనే రాష్ట్ర బడ్జెట్ పెడదామనుకుంటున్నాం. మార్చి 15 నాటికి అందరం దిల్లీ వెళ్లి కూర్చుందాం. నాలుగో విడతలో వీలైనన్ని కేంద్ర నిధులు తెచ్చుకుందాం. కాబట్టి ఇప్పుడు నిధుల వినియోగంపై అందరూ సీరియస్‌గా దృష్టి పెట్టాలి' అని సీఎం దిశానిర్దేశం చేశారు. 'స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌కు కేంద్రం రూ.450 కోట్లు ఇస్తే రూ.50 కోట్లే ఖర్చు చేశారు. దిల్లీ వెళితే కేంద్ర అధికారులు ఈ విషయం చెప్పారు. ఇచ్చిన నిధులు ఖర్చు చేస్తే ఇంకా ఇస్తామన్నారు' అని ఆయన గుర్తు చేశారు. 'ప్రైవేట్ పెట్టుబడులకు సంబంధించి ఆయా ప్రాజెక్టులు తక్షణమే పనులు ప్రారంభించేలా అధికారులు చూడాలి. ఆ ప్రాజెక్టులను ఎప్పటికి సాకారం చేస్తారో కంపెనీలతో మాట్లాడి ముందే తేదీలు నిర్ణయించాలి. ఆ సమయానికి అవి పూర్తయ్యేలా ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లే ఫాలో అప్ చేయాలి' అని చంద్రబాబు చెప్పారు.

# జాతి నిర్మాణంలో జెన్-జీ ముందంజ: మోదీ

'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్'ను ఏర్పాటు చేశాం' అని వివరించారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్: 'గత దశాబ్ద కాలంగా వరుసగా చేపట్టిన సంస్కరణలు ప్రస్తుతం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా రూపాంతరం చెందాయి. ఈ సంస్కరణలకు మన యువ శక్తే కేంద్ర బిందువు' అని మోదీ వివరించారు.

# ఇరాన్‌తో వ్యాపారం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు: ట్రంప్ కీలక నిర్ణయం

తుర్కియే, యూఏఈ, ఇరాక్, భారత్ ఉన్నాయి. ఇరాన్ నిరసనలపై ట్రంప్ సైనిక చర్య చేపడతారనే ఊహాగానాల నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. ఇరాన్‌పై చర్యల్లో భాగంగా ఆ దేశంపై వైమానిక దాడులు చేపట్టడం ఒక ఆప్షన్ కావొచ్చని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఇప్పటికే పేర్కొన్నారు.

నిత్యావసర ధరలు ఆకాశాన్నంటడం, కరెన్సీ విలువ భారీగా పతనమవడంతో గతనెల 28

## మొదటి పేజీ తరువాయి

నుంచి ఇరాన్‌వ్యాప్తంగా నిరసనలు ప్రారంభమయ్యాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు 646 మంది ప్రాణాలు కోల్పోయారు.

**ఇరాన్‌ను వీడండి..**

మరోవైపు, ఇరాన్‌లోని అమెరికా పౌరులకు అగ్రరాజ్యం అడ్వైజరీ జారీ చేసింది. ఉద్రిక్తతలు మరింత హింసాత్మకంగా మారే అవకాశం ఉందని, తక్షణమే ఆ దేశాన్ని వీడాలని తమ పౌరులను హెచ్చరించింది. ఒకవేళ దేశం నుంచి బయటకు రాలేని పరిస్థితుల్లో ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడులు చేపట్టే అవకాశాలున్నట్లు వార్తలు వస్తోన్న వేళ ఈ హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

**అతడికి మరణశిక్ష..?**

ఇదిలాఉండగా.. ఖమేనీకి వ్యతిరేకంగా నిరసనకారులపై ఉక్కుపాదం మోపుతోన్న ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆందోళనల్లో పాల్గొన్న 26 ఏళ్ల ఇర్ఫాన్ సోల్తానికి మరణశిక్ష అమలుచేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. జనవరి 8న టెహ్రాన్ శివారు ప్రాంతంలో ఇర్ఫాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. జనవరి 14న అతడిని ఉరితీసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు మానవహక్కుల సంఘాలు, మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

# సార్లంకపల్లె అగ్నిప్రమాద బాధితులకు అండగా ఉండాలి సీఎం చంద్రబాబు ఆదేశం

కొత్త ఇల్లు మంజూరు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. అప్పటివరకు వారికి అవసరమైన వసతి, ఇతర సహాయం అందించాలన్నారు. ప్రమాదంలో కాలిపోయిన డాక్యుమెంట్లు, ఆధార్ కార్డులు ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు అందే సాయంపై మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

# అమరావతి విషయంలో జగన్‌కు అవగాహన లేదు: ధూళిపాళ్ల నరేంద్ర

ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టింది. వైకాపా హయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించింది. ఎస్సీ, ఎస్టీలకు పట్టాలు అందజేయడం ద్వారా వారికి కొత్త సంవత్సరం వెలుగులు పంచాం. రాజధాని విషయంలో మాజీ సీఎం జగన్‌కు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. నదీ తీరాల్లోనే నాగరికత అభివృద్ధి చెందిందనే విషయం జగన్‌కు తెలియదనుకుంటాను. మూడు రాజధానుల పేరిట జగన్ ఆడిన మూడు ముక్కలాటను రాష్ట్ర ప్రజలు చూశారు. అమరావతికి అనుకూలంగా జనం ఎన్నికల్లో ఓటేశారు. అయితే, రాజధాని విషయంలో జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి చెబుతున్న మాటలు గందరగోళం సృష్టిస్తున్నాయి" అని విమర్శించారు.

# పోలవరం-నల్లమలసాగర్‌పై... రిట్ పిటిషన్‌కు విచారణార్హత లేదు

తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్‌సింఘ్వీ కోరడంతో ధర్మాసనం కేసు విచారణను 12వ తేదీకి వాయిదా వేసింది. దాని ప్రకారం సోమవారం విచారణ ప్రారంభమైన వెంటనే అభిషేక్‌సింఘ్వీ జోక్యం చేసుకుంటూ తాము దాఖలు చేసిన పిటిషన్‌ను ఆర్టికల్ 32కింద విచారణకు స్వీకరించవచ్చని ధర్మాసనానికి విన్నవిస్తూ సంబంధిత వాదనలను లిఖితపూర్వకంగా సమర్పించారు. తమ నోట్‌ను పరిశీలించాక మీరు ఏ అభిప్రాయం వ్యక్తంచేస్తే దాని ప్రకారం నడుచుకుంటామని విన్నవించారు.

"ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన పిటిషన్‌ను ఎందుకు విచారణకు స్వీకరించాలన్న కారణాలను ఇందులో వివరించాం. గోదావరి ట్రైబ్యునల్ 1979-80లో ఆవిరయ్యే నీటితో కలిపి ఏపీకి 484.5 టీఎంసీలు కేటాయించింది. వరద నీరనో, ఇంకో పేరో చెప్పి అంతకుమించి నీటిని మళ్లించడానికి ప్రయత్నిస్తే అది చట్టవిరుద్ధమవుతుంది. అప్పుడు ఆర్టికల్ 32కింద జోక్యం చేసుకోవడానికి కోర్టుకు అధికారం ఉంటుంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమకు కేటాయించిన టీఎంసీలకు మించి నీటిని వాడుకోవడానికి అవసరమైన మౌలిక వసతులను సమకూర్చుకుంటోంది. ఇవన్నీ ఆర్టికల్ 32కిందికి వచ్చే అంశాలే. అలాగే విభజన చట్టంలోని సెక్షన్ 84(3)(ఐఐ), 85(8)(డి)లను ఏపీ బహిరంగంగా ఉల్లంఘిస్తోంది. ఆంధ్రప్రదేశ్ చేపట్టే ప్రాజెక్టులు అంతర్రాష్ట్ర అంశాలపై ప్రభావం చూపేట్లయితే తప్పనిసరిగా జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ, జలశక్తి శాఖ, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, ఎపెక్స్ కౌన్సిల్, కేంద్ర పర్యావరణ అటవీశాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని ఈ సెక్షన్లు చెబుతున్నాయి" అని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

# భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత... కేంద్ర ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యం

విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు యానిమేటెడ్ లఘుచిత్రాలుగా రూపొందించారు. నెట్‌ఫ్లిక్స్ ఫండ్ ఫర్ క్రియేటివ్ ఈక్విటీ సహకారంతో గ్రాఫిటీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టును అమలు చేసింది.ఈ చిత్రాలకు అవసరమైన వాయిస్‌ఓవర్‌లను, నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీఖీణజ) భాగస్వామ్యంతో నెట్‌ఫ్లిక్స్ నిర్వహిస్తున్న 'వాయిస్‌బాక్స్ స్కిల్లింగ్ ప్రోగ్రాం అభ్యర్థులు అందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన 26 మంది విద్యార్థులలో 50 శాతం మహిళలు ఉండగా, పలువురు ద్వితీయ శ్రేణి నగరాల నుంచి రావడం గమనార్హం.ఈ సందర్భంగా పీఎస్ఏ ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్ మాట్లాడుతూ.. "సామాజిక ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు, యువతలో నైపుణ్యాలను పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది" అని వివరించారు. సృజనాత్మకతను సమాజ సేవకు ఎలా ఉపయోగించవచ్చో ఈ కార్యక్రమం తెలియజేస్తోందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, యువ సృజనకారుల కలయికతో భారత ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# సార్లంకపల్లె గ్రామం అగ్నికి ఆహుతి కావడంపై జగన్ దిగ్భ్రాంతి

ప్రమాదం వివారాల్లోకి వెళితే... మన్యం మారుమూలన ఉండే ఈ తండాలో అగ్నిప్రమాదం సంభవించింది. నిమిషాల్లోనే ఊరంతా కాలి బూడిద అయిపోయింది. మూడు పక్కా ఇళ్లు మినహా 38 పూరిళ్లు పూర్తిగా కాలిపోయాయి. అడవి తల్లిపై ఆధారపడి జీవించే గిరిజనులు సంక్రాంతి సందర్భంగా సరుకును కొనుగోలు చేసేందుకు తుని పట్టణానికి వెళ్లారు. ఆ సమయంలోనే ఈ ఘోరం సంభవించింది. 50 కిలోమీటర్ల దూరంలోని తుని నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చేటప్పటికే ఊరంతా అగ్నికి ఆహుతి అయిపోయింది.

# 'ఆన్‌లైన్' పరిష్కారంలో ఎస్పీల వెనకబాటు

పరిష్కారంపై సమీక్షించారు. ఆన్‌లైన్ దస్త్రాల పరిష్కారంలో జిల్లా కలెక్టర్లు కొంత మెరుగుపడినా అధిక శాతం ఎస్పీలు పట్టించుకోవడం లేదని ఐటీ, ఆర్టీజీఎస్ శాఖల కార్యదర్శి కాటమనేని భాస్కర్ వివరించారు.

సీఎం మాట్లాడుతూ.. 'జనవరి నెలాఖరుకు దస్త్రాలన్నీ ఆన్‌లైన్ చేయాలి. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఆన్‌లైన్‌లోనే దస్త్రాలు పరిష్కరించాలి. ఎవరైనా వెనకబడితే ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. ప్రభుత్వ సేవల్ని మెరుగుపరచడంలో ఎస్పీలు చొరవ తీసుకోవాలి. విశాఖపట్నంలో మహిళలపై దాడి ఘటనలో సరైన సమయంలో సీపీ బాగా స్పందించారు. అందరూ అలా రియల్‌టైమ్‌లో పనిచేయాలి. సాంకేతికత ఉపయోగించుకోవాలి' అని పేర్కొన్నారు.

**అయితే ఆన్‌లైన్.. కాకుంటే మనమిత్ర వాట్సప్**

ప్రతి శాఖలోనూ సాంకేతికత వినియోగం పెరగాలని చంద్రబాబు నిర్దేశించారు. దేవాలయాల్లో 95% సేవలు ఆన్‌లైన్, మనమిత్ర వాట్సప్ యాప్ ద్వారానే అందించాలన్నారు. 'ఏడాదిన్నరగా బాగా కసరత్తు చేశాం. దేశంలో ఎక్కడా లేనంత డేటా సేకరించాం. అన్ని ఫైల్స్ ఆన్‌లైన్‌లో ఉన్నాయి. రియల్‌టైమ్‌లో దస్త్రాలు పరిష్కరించవచ్చు. అన్ని శాఖలూ ఈ సమాచారాన్ని ఉపయోగించుకోవాలి. సాంకేతికతపై ఏడాదిగా మాట్లాడుతున్నా అమలు సరిగా లేదు. దీనిపై అందరితోనూ చర్చించాలి. అవసరమైతే సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలి' అని పేర్కొన్నారు.

**అగ్రస్థానంలో పశ్చిమగోదావరి..**

సంతృప్తశాతంలో పశ్చిమగోదావరి అగ్రస్థానంలో, తర్వాత స్థానాల్లో విశాఖపట్నం, తూర్పుగోదావరి, నెల్లూరు, కృష్ణా జిల్లాలు ఉన్నాయని అధికారులు వివరించారు. ఆర్ఓఆర్ సర్వేలో సంతృప్త శాతం 59% ఉందని చెప్పారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గతంతో పోలిస్తే మెరుగుపడిందన్నారు. సంతృప్తశాతంలో వెనకబడి ఉండటానికి కారణాలేంటని అల్లూరి, అన్నమయ్య, ప్రకాశం, అనంతపురం జిల్లాల కలెక్టర్లను చంద్రబాబు ఆరా తీశారు.

# భూ సమస్యలు, రెవెన్యూ అంశాల పై వచ్చే అర్జీలను తహశీల్దార్లు తక్షణమే పరిష్కరించాలి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 13)

భూ సమస్యలు, రెవెన్యూ అంశాలపై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను తహసిల్దార్లు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. నగరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని ప్రతి గదిని, దస్త్రాలను పరిశీలించారు. తహసిల్దార్ కార్యాలయానికి మంజూరైన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న వారి వివరాలు, ఏయే విధులు నిర్వహిస్తున్నారు అనే అంశాలపై స్వయంగా సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భూములకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై తహసిల్దార్ ను కలెక్టర్ నిలదీశారు. రీ సర్వే పట్టాదారు పాసుపుస్తకాల విచారణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పూర్తైన తర్వాత ఇప్పటివరకు 329 పాసు పుస్తకాలు జారీ చేయాల్సి ఉండగా, అందులో 97 పాసు పుస్తకాల విచారణ ముగిసిందన్నారు. మరో 95 విచారించాల్సి ఉండగా, 43 పెండింగ్లో ఉన్నాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వచ్చిన అర్జీలన్నింటిలో 175 మందికి సంబంధించిన భూముల ఆర్.ఓ.ఆర్. దస్త్రాల స్వచ్ఛీకరణ చేపట్టామన్నారు. నగరం మండలంలో భూముల రీ సర్వే ప్రక్రియపై ఆరా తీశారు. దస్త్రాలలో నుంచి బెల్లంకొండ వెంకటేశ్వరమ్మ అనే మహిళ అర్జీని పరిశీలించారు. ఆమెకు పెద్దవరం గ్రామంలో 70 సెంట్లు భూమి ఉండడంపై వెబ్ ల్యాండ్ లో విచారించారు. ఆ భూమికి అనుసంధానించిన ఫోన్ నెంబర్ ను ఆన్ లైన్ లో పరిశీలించిన కలెక్టర్, ఆమెకు స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. మీ భూమికి రీ సర్వే జరిగిందా, సర్వే సమయంలో ఉన్నారా, సర్వే సిబ్బంది ఎలా సర్వే చేశారు. మీకు ఎంత పొలం ఉంది. సాగు చేస్తున్నారా? గతంలో పాసు పుస్తకం ఉందా, ఏ పంట సాగు చేస్తున్నారు. మీ భర్త ఏం పని చేస్తున్నారంటూ.. పలు ప్రశ్నలు వేసి విచారణ జరిపారు. నూతనంగా రాజముద్రతో ప్రభుత్వం జారీ చేసిన రీ సర్వే పాసుపుస్తకం మీకు అందించారా, అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ డిజిటల్ కీ మీ చేతిలో లేకుండా ఏం చేస్తున్నారు, కనీసం తహసిల్దార్ లాగిన్ తెరవడం చేతగాకుండా ఎలా విధులు నిర్వహిస్తున్నారని తహసిల్దార్ నాంచారయ్యను కలెక్టర్ వినోద్ కుమార్ నిలదీశారు. భూ సమస్యలపై ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్నికలకు సంబంధించిన దరఖాస్తులు ఎన్ని వచ్చాయి, పెండింగ్లో ఎన్ని ఉన్నాయి తెలియకపోతే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ, డిజిటల్ కీ వాడడం తెలియకపోతే కంప్యూటర్ ఆపరేటర్లు ఏం చేస్తున్నారో ఎలా తెలుసుకుంటారని అసహనం వ్యక్తం చేశారు. ఆపరేటర్ ను పిలిపించి లాగిన్ తెరవగా భూ సమస్యలపై 600 అర్జీలు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. వీఆర్ఏ ఆపరేటర్‌గా పనిచేయడం, డిజిటల్ కీ మరొక ఆపరేటర్ వద్ద ఉండడం పై అసహనం వ్యక్తం చేశారు. దస్త్రాలన్నింటిని డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం మీసేవ కేంద్రాన్ని పరిశీలించారు. ఆధార్ నవీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. సమాచారం అందుకున్న రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు.

# ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

## జిల్లా రవాణాశాఖ అధికారి టి కె పరంధామరెడ్డి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 13)




సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరంధామరెడ్డి తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరంధామరెడ్డి తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్టీసి పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానిటరింగ్ టీమ్స్ ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నిర్దేశించిన ఛార్జీల పై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24/7 హెల్ప్‌లైన్ నెంబర్ 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 2 బస్సుల పై కేసులు నమోదు చేసి రూ.20 వేలు జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధన ఉల్లంఘించిన 19 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.51 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి తెలిపారు.







# కలెక్టర్, ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్ ఏ మారుతీరావు

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 13)



పొదిలి మున్సిపాల్టీ నూతన కమిషనర్‌గా ఏ మారుతీరావును నియమిస్తూ సోమవారం మున్సిపల్ శాఖ కమిషనర్ సంపత్ కుమార్ ఐఏఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మంగళవారం మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో పొదిలి మున్సిపల్ కమిషనర్ ఏ మారుతీరావు పాల్గొన్నారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ పి రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. తదుపరి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నివాసంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆయన కుమారుడు యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డిల ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొదిలి పట్టణ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని, అందుకు సంబంధించి తన నుంచి పూర్తి సహాయ, సహకారాలు ఎళ్ళవేళలా ఉంటాయని పేర్కొన్నారు. పొదిలి అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యల పై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# షణ్ముఖ వెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)

షణ్ముఖ వెలుగు దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆయన నివాసంలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, మున్సిపల్ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ అనతి కాలంలోనే షణ్ముఖ వెలుగు దినపత్రిక అంచలంచెలుగా ఎదుగుతు ప్రజలు మన్ననులు పొందుతుందన్నారు. ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యానికి, విలేకరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక స్టాఫ్ ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్ బాబు, ఉడా చైర్మన్ షేక్ రియాజ్, 15వ డివిజన్ అధ్యక్షులు గద్దం ఆదినారాయణ, సీనియర్ టీడీపీ నాయకులు పాలపర్తి లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ పాలూరి వెంకటేశ్వరరెడ్డి, యాలటూరి రవి, పల్లపోతు వెంకటేశ్వర్లు, మేడికొండ మోహన్, ఐటీడీపీ నాయకులు షేక్ సిద్ధిక్ (బబ్లు), గణేష్, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# షణ్ముఖ వెలుగు పత్రిక దినదినాభివృద్ధి చెందాలి

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 13)

నిజాన్ని నిర్భయంగా ప్రచురించే షణ్ముఖ వెలుగు దినపత్రిక దిన దినాభివృద్ధి చెందాలని కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు ఆకాంక్షించారు. షణ్ముఖ వెలుగు దినపత్రిక కందుకూరు నియోజకవర్గ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిరంతరం అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకురావడంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. పత్రిక పేరుకు తగినట్లుగానే పేద ప్రజల కష్టాలు తీర్చి వారిని వెలుగులోకి తీసుకొస్తుందన్నారు. అదే విధంగా అక్రమాలకు పాల్పడితే అధికారుల పట్ల సింహ స్వప్నంలా సమగ్ర సమాచారంతో వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యం బాగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పొడపాటి సుధాకర్, ఇంటూరి సందీప్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)



# సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఏపీ రోల్ మోడల్

## ఆస్పత్రి బిల్లుల ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికే సీఎంఆర్ఎఫ్
## అభివృద్ధి, సంక్షేమం కూటమికి రెండు కళ్లు
## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి గొట్టిపాటి

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 13)

వివిధ అనారోగ్య సమస్యలు, ఇతర కారణాలతో ఆస్పత్రుల పాలవుతున్న బాధితుల ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికే ముఖ్యమంత్రి సహాయనిధి అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని జే.పంగలూరు మండలం, ముప్పవరం గ్రామంలో మంత్రి గొట్టిపాటి మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సుమారు 91 మంది లబ్ధిదారులకు రూ.59,52,372 విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ఆరోగ్య కారణాలతో వేలు, లక్షలాది రూపాయిలను ఆస్పత్రి బిల్లులుగా చెల్లించే క్రమంలో ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటాయని తెలిపారు. వాటిని తొలగించడానికే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సీఎం చంద్రబాబు అర్హులకు ఆర్థిక సహాయం చేస్తున్నారని వివరించారు. పేదలకు సంక్షేమాన్ని అందించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం (తరువాయి 4లో...)



# రూ.5 వేలు ఇచ్చినా 'చిలుక' పలకలేదు

## జ్యోతిష్యం పారలేదు
## ఒంగోలులో విచిత్ర ఘటన

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 13)



రూ. 5 వేలు ఇచ్చనా చిలుక పలకలేదు. జ్యోతిష్యం పారలేదు. దీంతో తన డబ్బు తనకు ఇవ్వాలని పీజీ చదివిన యువకుడు చిలకపస్తి వాడిని డిమాండ్ చేసిన విచిత్ర ఘటన ఒంగోలులో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే జిల్లాలోని తాళ్లూరు గ్రామానికి చెందిన పీజీ చదివిన రవి అనే యువకుడు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు చిలకపస్తి చెప్పుకునే వ్యక్తిని మూడు నెలల క్రితం కలవడం జరిగింది. ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నానని, ఏ పని చేసినా కలిసి రావడం లేదని, తనకి అదృష్టం పట్టాలని చిలకపస్తి వారికి రవి చెప్పాడు. దీంతో చిలక పస్తి వ్యక్తి తనకు రూ.5 వేలు ఇస్తే నీ జాతకం మారేలా చేస్తానని, పట్టిందల్లా బంగారంగా మారుతుందని జోస్యం చెప్పారు. దీంతో రవి చిలకపస్తి వ్యక్తి చెప్పిన విధంగానే రూ.5 వేలు ఇచ్చారు. అయితే అప్పటి నుండి మూడు నెలల గడుస్తున్నా తన జీవితంలో ఎటువంటి మార్పు రాకపోవడంతో కలెక్టరేట్ వద్దకు వచ్చి చిలకపస్తి వానితో గొడవకు దిగాడు. తన డబ్బులు తనకు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. తన వద్ద డబ్బులు అయిపోయాయని చిలకపస్తివాడు చెప్పడంతో రవి పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు సర్ధి చెప్పి ఈ నెల 25వ తేదీ లోపు రవికి ఇవ్వాల్సిన డబ్బులు చెల్లించాలని చిలకపస్తి వానిని హెచ్చరించారు. చదువుకున్న వ్యక్తులే జ్యోతిష్యం పేరుతో మోసానికి గురి కావటం ఇక్కడ విశేషం...! (తరువాయి 4లో...)

# బాధాపురం అంగన్‌వాడీ సెంటర్‌లో సంక్రాంతి సంబరాలు





(షణ్ముఖ వెలుగు, దొనకొండ, జనవరి 13)

ఐసిడిఎస్ అధికారుల ఆదేశాలు మేరకు దొనకొండ మండలం బాధాపురం 1వ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్ ధూళిపాళ్ల లక్ష్మీ నరసమ్మ ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దొనకొండ ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభాషిని మాట్లాడుతూ సంక్రాంతి ప్రతి ఇంట పండగ అని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ సంక్రాంతి ముందు రోజు వచ్చే భోగి పండుగ జరుపుకుంటారని ఆమె అన్నారు, భోగి యొక్క ప్రాధాన్యత ఆమె వివరించారు. సంక్రాంతి సందర్భంగా ప్రతి ఇంట కొత్త బట్టలతో పిండి వంటలతో పండగను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ అంగన్వాడి సెంటర్లో సంక్రాంతి ముందస్తు సంబరాలు జరుపుకోవడం జరుగుతుందని బాధాపురం 1వ అంగన్వాడి సెంటర్ అంగన్వాడి వర్కర్ ధూళిపాళ్ల లక్ష్మీ నరసమ్మ అన్నారు. భోగి మంటలు వేసి పిండి వంటలతో అంగనవాడి సెంటర్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ కుమారి, అంగన్వాడి హెల్పర్ నాసరమ్మ, గర్భిణీ స్త్రీలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి విజయమ్మకు న్యాయం చేయాలి

**బిసిఐటియు చీమకుర్తి మున్సిపల్ వర్కర్స్ యూనియన్**




(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 13)

ఒంగోలు నగరంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా పనిచేస్తున్న టి విజయమ్మను కొత్తగా వీధుల్లో చేరినమేస్త్రి కొత్తపల్లి సాయిబాబు హీనమైన పదజాలంతో మాట్లాడి అక్రమంగా కేసు బనాయించారు. అధికారులు విచారణ జరపకుండా ఆమెను విధులు నుండి తొలగించడం సరైనది కాదని మునిసిపల్ అధికారుల పక్షపాత ధోరణి నిరసిస్తూ సిఐటియు చీమకుర్తి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పాటి బండ్ల పద్మ మాట్లాడుతూ విజయమ్మను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, అధికారులు పక్షవాత ధోరణి విడనాడాలని, ప్రభుత్వం గత సమ్మె కాలపు ఒప్పందాలను, కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పాలేటి ఏడుకొండలు, జడ పిచ్చియ్య, ఏలేష, గోవిందు, కోటేశ్వరావు, అరుణ, డి వెంకటేశ్వర్లు, సామేలు, కార్మికులు పాల్గొన్నారు.

# ఉలవపాడు అంగన్‌వాడీలో సంక్రాంతి సంబరాలు






(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 13)

ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలోని అంబేద్కర్ నగర్ కాలనీలోని అంగన్వాడి సెంటర్‌లో ఉలవపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు సంక్రాంతి సంబరాలు భోగి, కనుమ, నిర్వహించడం జరిగింది. సంబరాలను ఉద్దేశించి సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ సంక్రాంతి మకర సంక్రాంతి అనే సూర్యుడు ధనుస్సు రాశి నుండి మకర రాశిలో ప్రవేశించే రోజున జరుపుకునే హిందూ పంట పండుగ ఇది ఉత్తరాన పుణ్యకాల ప్రారంభాన్ని సూచిస్తుంది అని, సాంప్రదాయలు, కొత్త అల్లుళ్లు, కొత్త కోడళ్లతో కుటుంబ సమేతంగా జరుపుకునే ఈ పండగ పిండి వంటలు, భోగి మంటలు, గంగిరెద్దుల సందడి బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారన్నారు. ఇంటిని రంగవల్లులతో అలంకరించడం వంటి వాటితో తెలుగువారి ఇళ్లలో ఆనంద ఉత్సాహాలతో జరుపుకుంటారని, సంక్రాంతి విశిష్టత గురించి వివరించడం జరిగింది. అనంతరం కాలనీవాసులతో ముగ్గులు వేసి, భోగి మంటలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడీ కార్యకర్తలు ప్రవీణ, గీత, సుస్మిత, కోటేశ్వరమ్మ, తిరుపతమ్మ, ఇంద్రావతి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఏపీ రోల్ మోడల్







దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా అస్తవ్యస్తం చేసినా, ఒక వైపు ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూనే మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణంతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. అమరావతిలో ప్రపంచ స్థాయి నిర్మాణాలు జరుగుతుంటే జగన్మోహన్ రెడ్డితో పాటు కొందరు వైసీపీ నేతలు ఈర్షతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. రాజధాని అమరావతితో పాటు రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ నేతల దిగజారుడు విమర్శలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ తరువాత ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశాలు జారీ చేశారు.

**సహకార రంగానికి కారుసాల సేవలు వెలకట్టలేనివి...**

సహకార సేవా రంగానికి కారుసాల శింగయ్య చౌదరి చేసిన సేవలు వెలకట్టలేనివని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం రావినూతలలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కారుసాల శింగయ్య చౌదరి విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983వ సంవత్సరంలో మొదటిసారి ముఖ్యమంత్రి అయిన ఎన్టీ రామారావును రావినూతల తీసుకొచ్చి నూతనంగా నిర్మించిన సొసైటీ భవనంతో పాటు కిలో రెండు రూపాయిల బియ్యం పథకాన్ని కూడా ప్రారభింపజేసిన ఘనత శింగయ్య చౌదరికే దక్కుతుందన్నారు. అదే విధంగా రావినూతల సహకార సంఘాన్ని రాష్ట్రంలోని అన్ని సొసైటీలకు ఆదర్శంగా నిలిపారని కొనియాడారు.

**ప్రభుత్వాలకు సహకరించాలి....**

అన్ని ప్రభుత్వాలే చేయలేవని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రావినూతల గ్రామంలో దశాబ్ధాల క్రితమే నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్లారని గుర్తు చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని మొత్తం 103 గ్రామాల్లో 45 పాఠశాలలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలకు చెందిన 6,500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందించామన్నారు. అద్దంకిలో జరిగిన మంచి కార్యక్రమం స్ఫూర్తితో మంత్రులు నారాయణ, అనిత, సత్య కుమార్ లు కూడా తమ నియోజకవర్గాల్లోని విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందించారని వెల్లడించారు. మంచి కార్యక్రమాలకు దాతలు కూడా ముందుకు రావడం అభినందనీయమని మంత్రి గొట్టిపాటి చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు రఘుబాబుతో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్**





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 13)

జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోజు ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదల జరిగుతూ ఉంటాయని ఆ సమయంలో గాయపడిన వారికి సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు రహ్-వీర్ లకు నగదు ప్రోత్సాహం మరియు వారి రక్షణ కు సంబంధించిన పోస్టర్స్‌ను కలెక్టర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రోజు ఎక్కడో ఒక చోట రోడ్డు ప్రమాదల జరిగుతూ ఉంటాయని ఆ సమయంలో గాయపడిన వారికి సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని చూచించారు. ప్రమాదం జరిగినప్పుడు వెంటనే మొదటి గంట సమయం చాలా విలువైనదని, ఆ గంట లోపు సమీపంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య సహాయం అందేలా చేసినట్లయితే ప్రమాద బాధితులను ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చున్నారు. ఎక్కువగా టు వీలర్స్ నడిపేవారు యాక్సిడెంట్స్ కు గురవుతున్నారని, టు వీలర్ నడిపేవారంతా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయపడేవారికి రహ్-వీర్ సన్మాన పత్రంతో పాటుగా రూ.25 వేలు నగదు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రమాద బాధితులకు సహాయపడే వారిని, వారి పేరు, వివరాలు చెప్పమని పోలీసు వారు గానీ, హాస్పిటల్ వారు గాని ఒత్తిడి చెయ్యడానికి వీలు లేదని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రమాద బాధితులకు సహాయం అందించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి టి కె పరంధామరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి, ఆర్‌టిసి ఆర్‌ఎం సి హెచ్ విమల, మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్స్ డిబివి రంగారావు, ఎన్ ప్రసన్న కుమారి, బి కిషోర్ బాబు, మెడికల్ ఆఫీసర్ ఎ నరేంద్ర కుమార్, కలెక్టరేట్ ఎఓ మల్లికార్జునరావు, రవాణాశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలి

**మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్‌లకు బడ్జెట్ విడుదల చేయాలి**

**పాలకులు మారినా దళితుల పై దాడులు ఆగలేదు**

**దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)



దళిత సంక్షేమ పథకాలు తక్షణమే అమలు చేయాలని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ కోరారు. మంగళవారం స్థానిక ఒంగోలు అంబేద్కర్ గ్రంధాలయంలో దళిత మహాసభ ఆధ్వర్యంలో దళిత సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు అధ్యక్షతన మీడియా సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతగా వున్న చంద్రబాబు 29 దళిత సంక్షేమ పథకాలు రద్దు చేశారని, వాటిని అమలు చేయాలని గత ప్రభుత్వం పై పోరాటం చేసిన వారు ముఖ్యమంత్రిగా రెండు సంవత్సరాలు కావస్తున్నా ఒక్క పథకం తీయకపోవడం, మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్ లకు ఒక్క రూపాయి ఇవ్వకపోడం, దళితుల పట్ల వారి ప్రేమ ఏపాటిదో అర్ధమవుతుందన్నారు. తక్షణమే సంక్షేమ పథకాలు, నిధులు మంజూరు చేయాలన్నారు. ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి రుణాలకు వడ్డీలు రద్దు చేయడం కాదు, రుణాలు రద్దు చేసి సఫాయి కర్మ చారుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ ప్రభుత్వంలో కౌన్సిల్ ద్వారా చేరిన విద్యార్థిని విద్యార్థుల ఫీజు రియాంబర్స్ మంజూరు చేసి పిల్లలకు, వారి తల్లి తండ్రులకు మనోధైర్యం కల్పించాలన్నారు. పాలకులు మారినా దళితుల పై దాడులు ఆగలేదని, కనీసం దళిత గిరిజనుల ఫిర్యాదులు ఎఫ్ఆర్ఐలకు నొచకోవడం లేదన్నారు. తక్షణమే కూటమి ప్రభత్వం స్పందించి దళిత గిరిజన సమస్యల పట్ల చర్యలు తీసుకోవాలని, వీరి అభి వృద్ధి పై ద్రుష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో దళిత సీనియర్ నాయకులు కురుగుంట్ల వెంకటేశ్వర్లు, లక్కెపోగు వెంకటరావు, ఏరిచర్ల సామ్యేల్ జాన్, పాలేటి శ్రీనివాసరావు, వేమా బాలకోటి, తదితరులు పాల్గొన్నారు.

# షణ్ముఖ వెలుగు పత్రిక దినదినాభివృద్ధి చెందాలి



# షణ్ముఖ వెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



# రూ.5 వేలు ఇచ్చినా 'చిలుక' పలకలేదు





# పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డోలా

(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 13)

పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. మంగళవారం టంగుటూరు మండల కేంద్రంలో సుమారు రూ.42 లక్షలతో నిర్మించిన రోడ్లు, సైడు కాలువలను మారిటైమ్ బోర్డు చైర్మెన్ దామచర్ల సత్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలనే ఉదేశ్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఇక్కడ నీళ్ళు ఇబ్బందిగా ఉందని చెప్పగా, వారు ఇప్పుడు మూసి నది నుంచి 0.6 కి.మీ లు ఒంగోలు మేజర్ బ్రాంచ్ కెనాల్ నుంచి మూసికి నీరు వచ్చేలా అనుమతులు ఇచ్చారన్నారు. అక్కడ రూ.24 లక్షలు పెట్టి ఎస్కేప్ చానెల్ నిర్మాణానికి నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లును నిర్మించాలని ఉదేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అందులో భాగంగా కొండపి నియోజకవరంలోనే టంగుటూరు నుంచి పొదిలి రోడ్డుకు రూ.5 కోట్లు మంజూరు కావడం జరిగిందని, అందులో, టంగుటూరు బైపాస్ కి రూ.2 కోట్లు, మిగతాపనులకు రూ.3 కోట్లు, ఉప్పలపాడు నుంచి నిడమానురుకి రూ.3 కోట్లు, కందులూరు నుంచి మర్లపాడుకి రూ.2 కోట్లు, మర్లపాడు నుంచి కొణిజేడుకి 3 కోట్లు, కొణిజేడు నుంచి పొందురుకి రూ.2.45 లక్షలు, పెళ్లూరు నుంచి వాసేపల్లిపాడు కి రూ.2.40 లక్షలు, టంగుటూరు నుంచి వెలగపూడికి కోటి రూపాయలు, టంగుటూరు నుంచి ఆలకూరపాడుకి రూ.3.30 లక్షలు, టంగుటూరు నుంచి రాయవారిపల్లె నుంచి పాకలకి రూ.6 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. కొండేపి మండలం కామేపల్లి రోడ్డుకి రూ.2 కోట్లు, ముతరాసిపాలెం కి 1 కోటి రూపాయలు ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు మూసివేస్తే మరలా మన ప్రభుత్వం వచ్చాక తిరిగి వాటిని ప్రారంభించామన్నారు. భవిష్యత్తులో ప్రతి మండల కేంద్రం లో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి స్పష్టం చేశారు. త్వరలో సుమారు 700 ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చెయ్యటానికి ముఖ్యమంత్రి అనుమతి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తున్నామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చి వారికి అండగా నిలుస్తామన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. హౌస్ సైట్ కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అవసరాన్ని బట్టి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి గాని లేకుంటే కొనుగోలు చేసి ఇవ్వటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా మారిటైమ్ బోర్డు చైర్మెన్ దామచర్ల సత్య మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన రూ.10 లక్షల కోట్లు అప్పుకు వడ్డీలు కడుతూ కూడా రాష్ట్రంలో అబివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా వచ్చే సంక్రాంతి కల్లా ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి గ్రామంలో కనీసం 70 శాతం హామీలు అమలు చేస్తామని ఆయన బరోసా ఇచ్చారు. భారత దేశ చరిత్రలో పింఛన్ల కోసం సంవత్సరానికి 34 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనని ఆయన తెలిపారు మారిటైమ్ బోర్డు చైర్మెన్‌గా తాను ఈ రెండు సంవత్సరాలలో రూ.4 నుంచి రూ.5 వేల కోట్లు ఖర్చు చేసినట్లు సత్య గారు తెలిపారు. ఈ సంవత్సరం డిసెంబర్ కల్లా 3 పోర్టులు పూర్తి చేసుకోబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. రామాయపట్నం పోర్టు జిల్లాకు ఒక వరమని దీని ద్వారా చాలా మందికి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్వామి టంగుటూరులోని టిటిడి కళ్యాణ మండపం రోడ్డులో నూతనంగా నామకరణం చేసిన "వివేకానంద మార్గ్" లో స్వామి వివేకానంద విగ్రహాన్ని మారిటైమ్ బోర్డు చైర్మెన్ దామచర్ల సత్యతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## ప్రజలందరికీ మూడు రోజుల ముచ్చటైన పండగ సంక్రాంతి శుభాకాంక్షలు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 13)

భోగ భాగ్యాల భోగి, సుఖ సంతోషాల సంక్రాంతి, కమ్మని వంటల కనుమ, కలబోసి అందరి ఇంట ఆనందం వెల్లివిరియాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాల మీద మమకారానికి, రైతులకు ఇచ్చే గౌరవానికి ప్రతీక మకర సంక్రాంతి' అని పేర్కొన్నారు. పండుగ సంబరాలతో తెలుగులోగిళ్లు శుభాలకు, సుఖసంతోషాలకు నెలవు కావాలని, రైతుల ఇంట ఆనందాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న మాటకు కట్టుబడి దేశచరిత్రలో ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో దిగవంత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు అన్నదాతల సంక్షేమానికి చర్యలు తీసుకున్నారని షేక్ సైదా గుర్తు చేశారు. ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.

## కోడిపందాలు, జూదం ఆడే వారిపై కఠిన చర్యలు

### ఎస్ఐ రమేష్




(షణ్ముఖ వెలుగు, చినగంజాం, జనవరి 13)

సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో జూదం, కోడి పందాలు, గుండాట తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని చిన్నగంజాం ఎస్ఐ ఎస్ రమేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ కోడి పందేలు, జూదం జరిగే అవకాశమున్న ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. జూదం, కోడి పందాలు, అక్రమ మద్యం విక్రయాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి చర్యలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. చిన్నగంజాం పోలీస్ స్టేషన్ పరిధిలో జూదం, కోడి పందాలు పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. కోడి పందేల నిర్వహణకు స్థలాలు ఇచ్చిన వారిపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా జూదం లేదా కోడి పందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే 9121102149 నెంబర్‌కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## అర్ధరాత్రి బంకులో చెలరేగిన మంటలు షార్ట్ సర్క్యూట్‌తో బంకు దగ్ధం

### రూ.1.50 లక్షలు నష్టం

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 13)




బద్వేల్ మున్సిపాలిటీ పరిధి సిద్ధవటం రోడ్ 22వ వార్డు గాంధీనగర్‌లో మంగళవారం తెల్లవారుజామున బైస్సాని సుభద్రమ్మ అనే మహిళ బంకులో మంటలు చెలరేగాయి, అర్ధరాత్రి సమయంలో బంకులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో విషయం తెలుసుకున్న ఫైర్ ఆఫీసర్ చంద్రుడు, సీనియర్ ఎల్ ఎఫ్ బి సుధాకర్, డ్రైవర్ మాబురెడ్డి, ఫైర్ మెన్స్ శ్రీనివాసులు రెడ్డి, నాయక్, హోంగార్డు రాజశేఖర్ పలువురు సిబ్బంది చెలరేగుతున్న మంటలను దాదాపు 30 నిమిషాల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు, ఈ ఘటనలో బొంకు బంకులో ఉన్నటువంటి నిత్యవసర సరుకులు అందులో ఉన్న నగదు సుమారు రూ.1.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు షాపు నిర్వాహకులు బైసాని సుభద్ర తెలియజేశారు,ఈ ఘటన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన జరిగినట్లు ఫైర్ ఆఫీసర్ చంద్రుడు నిర్ధారించారు, విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ లింగప్ప గాంధీనగర్ లోని అర్ధరాత్రి సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో అగ్నికి అహుతి అయిన బంకును అందులో ధ్వంసమైన నిత్యవసర సరుకులను వారు పరిశీలించారు.

మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది

మంగళవారం తెల్లవారుజామున గాంధీనగర్‌లో ఓ బంకులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జరిగిన అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న అగ్నిమాపక ఆఫీసర్ చంద్రుడు వారి సిబ్బంది సకాలంలో అక్కడకు చేరుకున్నారు. తదుపరి మంటలను అదుపు చేయడంతో బంకు పక్కనే ఉన్నటువంటి ద్విచక్ర వాహనాలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండడంతో స్థానిక ప్రజలు అగ్నిమాపక ఆఫీసర్, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.


**తమ కుటుంబాన్ని ఆదుకోవాలి**

మున్సిపాలిటీ పరిధి 22వ వార్డు గాంధీనగర్లో బంకు పెట్టుకుని కొన్ని ఏళ్లుగా జీవనం సాగిస్తున్న వైశాలి సుభద్ర అనే వంటరి మహిళ ఒక్కసారిగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బంకులో మంటలు చెలరేగి బంకు బంకులో ఉన్నటువంటి నిత్యవసర సరుకులు అందులో ఉన్నటువంటి నగదు పూర్తిస్థాయిలో అగ్నికి ఆహుతయ్యాయి. నిత్యం వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తుంటున్న మాకు ఒకసారిగా చాట్ సర్క్యుట్లో మాకు ఉన్నటువంటి బంకు బంకులో సామాగ్రి పూర్తిస్థాయిలో మంటలు కాలిపోవడం బాధాకరం తమకు ప్రభుత్వం కానీ అధికారులు కానీ చరవు తీసుకొని తమకు న్యాయం జరిగేలా చూడాలి.



## కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 13)



పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి సరికొత్త వెలుగులు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. మీ కష్టాలు, బాధలు భోగిమంటల్లో పోవాలి. కొత్త ఆనందాలు, సంతోషాలు వెల్లివిరియాలి. భోగభాగ్యాల భోగి పండుగను మీ కుటుంబ సభ్యులంతా సంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ

### 2026 నూతన డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)

ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయీస్ యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థ, 2026 నూతన డైరీ , క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవాడ నందు గల అటల్ బిహారీ వాజ్ పాయి విజ్ఞాన కేంద్రం లో జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగా సాంబశివరావు అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు టి రఘురాం, బిజెపి ఎన్టీఆర్ జిల్లా నాయకులు శ్రీరామ్, బిఎమ్ఎస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ సి హెచ్ రాంగోపాల్‌రెడ్డి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్ప, రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ ఆళ్ల కోటేశ్వరావు, ఇంకా రాష్ట్రవ్యాప్తంగా అన్ని కంపెనీల అధ్యక్ష కార్యదర్శులు, అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. తదుపరి ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డికి అందరూ కార్మిక నాయకులు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర డైరీని అందజేశారు.

## పేదలకు బట్టలు పంపిణి చేసిన ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐ

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లో పండుగ

### ముఖ్య అతిధిగా రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత




(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 13)

పొదిలి పట్టణంలో ఉద్యోగరీత్య ఒంగోలు ఎక్సైజ్ ఎస్ఐ గా పనిచేస్తున్న పి రవి ఆంజనేయులు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత చేతుల మీదుగా పేదలకు బట్టలు, పండ్లు, నగదు పంపిణీ చేశారు. ఈ విధంగా పేదల సహాయం చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి వారిని చూసి మిగత వారు కుడా ఆదర్శంగా ఉంటారని స్వర్ణ గీత అన్నారు. స్వంత ఊర్లో పండుగ జరుపుకొని తల్లిదండ్రులను స్మరించుకుంటు వారి స్మృతులతో పేదలకు సహయం చేయడం అదృష్టంగా భావిస్తున్నని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపీ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు వేటురి సుబ్బారావు, స్థానిక రజక సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 13)



మండలంలోని పలు గ్రామాల్లో ఈ సీజన్లో వేసిన వరి పంట నారుమడి, పిలకల దశలో ఎక్కువగా కాండం తొలుచు పురుగు ఆశించి అవిక నష్టం కలిగిస్తుందని వీటి వల్ల మొక్క పిలకల దశలో మొవ్వ చనిపోతుందన్నారు. ఈనిక దశలో ఆశించినచో పోషక పదార్థాలు అందక గింజలన్నీ తాలు గింజలుగా, తెల్ల కంకులు ఏర్పడతాయని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకురం నుండి చిరు పొట్ట దశలోనే ఈ తెగులు ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. వీటి నివారణకు క్రిమిసంహారక మందులైన ఎసిఫేట్ 1.5 గ్రాములు లేక క్లోరిపైరిపాస్ 2.5 మిల్లీ లీటర్లు, కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పైరు పై పిచికారి చేయాలన్నారు. చిరు పొట్ట దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను 10 కిలోలు లేక కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు, 8 కిలోలు, ఎకరాకు 20 కిలోల ఇసుకతో కలిపి వెదచల్లి పురుగులను అదుపు చేసుకోవచ్చని తెలియాజేశారు.

# వైభవంగా తిరుమంజన సేవ స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి శిద్దా దంపతులు

**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 13)**

చీమకుర్తి కాండూరి వారి అగ్రహారం లో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ధనుర్మాస మహోత్సవ తిరుమంజనం సేవ మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. అగ్రహారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 16 నుండి ఈ నెల 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవ శ్రీ గోదాదేవి తిరుప్పావై వ్రత మహోత్సహం సందర్భంగా మంగళవారం స్వామి వారికి కైంకర్య పోషకులు మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో స్వామి వారికి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్థపన తిరుమంజన సేవ, ప్రత్యేక పూల అలంకారాలు, శ్రీ గోదాదేవి వ్రత మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, వంశపారంపర్య ధర్మకర్తలు కాండురి రవి, రామానుజాచార్యులు, శ్రీమాన్ రామానుజాచార్యులు, అర్చక స్వాములు శిద్దా రాఘవరావు దంపతులను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. శిద్దా రాఘవరావు దంపతులు ఆలయంలో వెంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.



అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వెంకటేశ్వరా చార్యులు, ప్రవచన కర్త పంచాంగం రామానుజా చార్యులు, శ్రీ పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు, విష్వక్షేణ ఆరాధన, తోమాల సేవ, సహస్ర నామార్చన, తిరుప్పావై సేవా కాలం, పాశురం సమర్పణ శిద్దా రాఘవరావు దంపతులు అత్యంత అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు వేద ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు, స్వామి వారి శేష వస్త్రాలు





అందచేసారు. ఆలయ జీర్ణోద్ధరణ ప్రధాన కైంకర్య పోషకులు శిద్దా హైమవతి, శిద్దా వెంకటేశ్వర్లు వారి సతీమణి సూర్య కుమారి, శిద్దా హనుమంతరావు దంపతులు, శిద్దా సూర్య ప్రకాశరావు దంపతులు ఆధ్వర్యంలో ధనుర్మాసం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ జీర్ణోద్దరణ శాశ్వత కైంకర్య పోషకులు శిద్దా హనుమంతరావు దంపతులు శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్‌కు నూతన వస్త్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా భరత్ దంపతులు, శిద్దా పెద్ద బాబు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయిబాబు, శిద్దా కాశీ, శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా సురేష్, శిద్దా బాలాజీ, శిద్దా భరత్, కొప్పరావూరి ఉదయ్, చలువాది బదరి నారాయణ, కాట్రగడ్డ రమణయ్య, గ్రానైట్ వ్యాపార, వర్తక, వాణిజ్య రంగాలకు చెందిన ప్రముఖులు, శిద్దా వారి కుటుంబ సభ్యులు, జ్యోతి గ్రానైట్ సిఓఓ మావూలేటి శివరామ్, కొండవీటి ఏడుకొండలు, తదితరులు పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ సహకారకులు కోట బాలకృష్ణరావు, కొణిజేటి వెంకట సుబ్బారావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, గుర్రం హరి, ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థసాదాలు అందించారు.



# కేపీఐ డేటా ఎంట్రీలో నిర్లక్ష్యం తగదు గడువు లోపే పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్






**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 13)**

కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి సూచికపై పూర్తిగా దృష్టి సారించి, సంబంధిత సమాచారాన్ని ఆన్‌లైన్ కేపీఐ డ్యాష్‌బోర్డ్‌లో నిర్దేశిత గడువులోగా తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన టైమ్‌లైన్‌ను పాటించని విభాగాధిపతులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సిఎం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కేపీఐలపై సమగ్ర విశ్లేషణ జరగగా, కొన్ని జిల్లాల్లో డేటా ఎంట్రీలు గడువు లోపల పూర్తికావడం లేదని ముఖ్యమంత్రి సూచించిన విషయాన్ని కలెక్టర్ గుర్తు చేశారు. రాష్ట్రంలో మొదటి మూడు జిల్లాల్లో బాపట్ల జిల్లా నిలిచేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ఎంటర్ చేసిన డేటా సక్రమంగా ఉందో లేదో సంబంధిత అధికారులు తప్పనిసరిగా వెరిఫై చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా సీపీఓ కేపీఐలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సెక్రటేరియట్ స్థాయి నుంచి జిల్లా, మండల స్థాయిల వరకు ప్రతి లెవెల్‌లో డేటా ఎంట్రీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి నెల 8వ తేదీ లోపుగా కేపీఐ డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అన్ని విభాగాధిపతులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అన్ని విభాగాధిపతులు, సంబంధిత కేపీఐ నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# 15వ శతాబ్దం నాటి తామ్ర శాసనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 13)**

1404 వ సంవత్సరం నాటి తామ్ర శాసనాలు. ఆనాడు సూర్యగ్రహణం సందర్భంగా పొన్నపల్లి అగ్రహారాన్ని పెదకోమటి వేమారెడ్డి బ్రాహ్మణులకు దానం చేస్తూ వీటిని వెలువరించారని పొన్నపల్లి విద్యాభాస్కర్ ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డా పిసి సాయిబాబు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు1404 వ సంవత్సరం నాటి తామ్ర శాసనాలు. ఆనాడు సూర్యగ్రహణం సందర్భంగా పొన్నపల్లి అగ్రహారాన్ని పెదకోమటి వేమారెడ్డి బ్రాహ్మణులకు దానం చేసిన తామ్ర శాసనాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బాపట్ల ప్రాంతమంతా కూడా 15వ శతాబ్దంలో వెలనాడుగా కొండవీడు రెడ్డి రాజుల సంస్థానం కింద ఉండేది. కొండవీడు ప్రభువైన పెద కోమటి వేమారెడ్డి చెరుకుపల్లి మండలంలోని పొన్నపల్లి అగ్రహారాన్ని నాటి బ్రాహ్మణులకు, పండితులకు దానం చేశారు. ఈ సందర్భంగా తామ్ర శాసనాలను వెలువరించారు. చెరుకుపల్లి మండలం పొన్నపల్లి గ్రామంలో పొన్నపల్లి విద్యా భాస్కర్ పూర్వీకులు 15వ శతాబ్దం నాటి వీటిని భద్రపరిచారు. ఇవి తెలుగు, సంస్కృత భాషలలో లిఖించబడి ఉన్నాయి. వీటి రచయిత శ్రీ నాథుడు కావడం విశేషం. కార్యక్రమంలో పొన్నపల్లి గ్రామస్తులు పి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# జనాభా లెక్కల ప్రక్రియను ప్రారంభించేందుకు ముందస్తు చర్యల పై దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు










**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 13)**

అధికారికంగా జనాభా లెక్కల ప్రక్రియను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలపై దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ (ఇంచార్జి), సెన్సస్ డైరెక్టర్ నివాస్ మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటికే చేపట్టిన పైలట్ ప్రాజెక్ట్ జనాభా గణనపై ఆరా తీయడంతో పాటు పూర్తిస్థాయిలో జనాభా లెక్కలు కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంపై పలు సూచనలు చేశారు. ఈసారి జనాభా లెక్కలను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, జియో మ్యాపింగ్ ఆధారంగా చేపట్టనున్నందున జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజన జరిగినందున వాటి సరిహద్దులను నిర్ధారించడంతోపాటు సంబంధిత మ్యాప్ ను ఈనెల 20వ తేదీ నాటికి ఢిల్లీ పంపించాలని చెప్పారు. జన గణన కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో అనుసరించాల్సిన ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నివాస్ వివరించారు. కాగా, ఈ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ఉద్యోగుల ప్రమోషన్ల ప్రక్రియను కూడా ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని రావత్ చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# కాపు రాక్స్ కు నగదు అందజేసిన ప్రముఖ రియల్టర్ ఆకుపాటి రమణయ్య



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 13)**

పామూరు పట్టణంలోని ఆకుపాటి క్యాంప్ ఆఫీస్ నందు మంగళవారం గోపాలపురం గ్రామంలో సంకురాత్రి ఉత్సవాలు కాపు రాక్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కాపు రాక్స్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి రమణయ్య ఆయన తనయుడు జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం యువకులను ఉత్తేజపరచటం మంచి కార్యక్రమం అని ఆయన తెలియజేశారు. అనంతరం కార్యక్రమానికి రూ.20,116లు కార్యక్రమ నిర్వహలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాడి మాధవ, నీరుకట్టు రసూల్, ఇండ్ల నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

## వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మూలే

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 13)**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మూలే గోపాల్‌రెడ్డి మంగళవారం కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా అలానే రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంతో గొప్పగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగని అన్నారు. సాంప్రదాయానికి ప్రత్యేకగా నిలిచే భోగి సంక్రాంతి కనుమ పండుగలను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. అలానే ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంటరీ ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్, వైసీపీ రాష్ట్ర నాయకత్వానికి ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

## జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 13)**

జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంతో గొప్పగా జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగని అన్నారు. సాంప్రదాయానికి ప్రత్యేకగా నిలిచే భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# శనగ రైతును నిలువునా ముంచిన బిజెపి పాలన విధానాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)

**అందుకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ రైతు సమస్యలను మరిచిన తెలుగుదేశం ప్రభుత్వం**

**దేశీయ రైతాంగాన్ని మరచి కార్పొరేట్ల సేవలో కేంద్ర ప్రభుత్వం**

**దేశంలో శనగ నిల్వలు పేరుకు పోయి ఉన్నా దిగుమతి శుంకాలు ఎత్తివేసి మరి విదేశీ శనగకు స్వాగతాలు**

**రైతాంగ ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలు**

**శనగ రైతులను ఆదుకోవాలని బిజెపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేయటం సిగ్గుచేటు**

**శనగ రైతులు అల్లాడుతున్నా పట్టించుకోని ప్రజా ప్రతినిధులు**

**క్వింటాకు రూ.3 వేలు నష్టపరిహారం, క్వింటా రూ.10 వేలు వంతున ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్**

**మీడియా సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల డిమాండ్**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలతో దేశీయ శనగ రైతు జీవితాలు నిలువునా మునిగిపోతున్నాయని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ ఒకపక్క శనగ పంటకు గిట్టుబాటు ధర లేక, కొనేవారు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం దిగుమతి శుంకాలను పూర్తిగా ఎత్తివేసి విదేశీ శనగ పంట దిగుమతికి బార్ల తలుపులు తెరిచిందన్నారు.రూ. 48 వేళ్ళ కోట్లు విదేశీ మార్కద్రవ్యం వెచ్చించి మరీ 73 లక్షల టన్నుల విదేశీ శనగ పంటను దిగుమతి చేసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకపక్క కేవలం ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు, కొండపి, ఒంగోలు నియోజక వర్గాల పరిధిలో గత రెండు సంవత్సరాలుగా 90 వేల టన్నుల శనగ పంట కొనే దిక్కు లేక కోల్డ్ స్టోరేజీలలో మూలుగుతుందన్నారు. 2025 నాటికి దేశంలోని రైతాంగ ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న మోడీ అందుకు విరుద్ధంగా వ్యాపారుల అడుగులకు మడుగులు ఒత్తుతూ దేశీయ రైతాంగాన్ని ఆత్మహత్యలకు ప్రేరేపించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ధ్వజమెత్తారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జజ్జర జయంతి బాబు మాట్లాడుతూ దేశంలో పప్పు దినుసులు అధిక ఉత్పత్తి కారణంగానే ధరలు దక్కటం లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొనటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. సదాసరినా దేశ ప్రజలు ఏడాదికి 130 లక్షల టన్నుల పప్పు దినుసులను వినియోగిస్తున్నారన్నారు. పంట కూడా ఏడాదికి దాదాపుగా 115 లక్షల టన్నులు దేశీయంగా ఉత్పత్తి చేస్తున్నారన్నారు. దేశీయంగా పప్పు దినుసులు సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ కేవలం కార్పొరేట్ వ్యాపారుల కోసం విదేశాల నుండి 14 లక్షల టన్నుల పప్పు దినుసులు ఎటువంటి సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజనకు తన వంతు గా కట్టవలసిన భాగాన్ని కట్టని కారణంగా రైతులు పూర్తిగా నష్టపోయారు అన్నారు. పంటకు మద్దతు ధర నిర్ణయించడంలో పారదర్శకత లేదన్నారు. ఉత్పత్తి ఖర్చుకు అనుగుణంగా మద్దతు ధరలు లేవన్నారు. రైతు నాయకులు మారెళ్ళ మారుతీరావు మాట్లాడుతూ శనగ పంట దిగుమతికి శుంకాలు ఎత్తివేసి శనగ రైతులను నిలువునా ముంచిన ఆ పార్టీ రైతు సంఘాల నాయకులు శనగ రైతులను ఆదుకోవాలని మొసలి కన్నీరు కార్చటం హేయమైన చర్య అన్నారు. కేవలం దిగుమతి సుంకాలను పెంచటం ద్వారా దేశీయ శనగ రైతుకు మేలు జరుగుతుందన్నారు. అమెరికా మొక్కజొన్న దిగుమతిని అడ్డుకున్న కేంద్ర ప్రభుత్వం, ఆస్ట్రేలియా శెనగ పంట దిగుమతిని దిగుమతి సుంకాలు పెంచి అడ్డుకోలేదా అని ప్రశ్నించారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమ రెడ్డి మాట్లాడుతూ 2021లో శనగ పంటపై దిగుమతి సుంకం 60 శాతం ఉంటే, 22 నాటికి దానిని 40%, 23 నాటికి 30% తగ్గించుకుంటూ వస్తూ నేడు పూర్తిగా దిగుమతి సుంకాలను ఎత్తివేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తుందో రైతాంగం ఆలోచించాలని హితువు పలికారు. రైతాంగం పక్షాన నిలిచి కేంద్రంపై ఒత్తిడి చేయవలసిన రాష్ట్ర ప్రభుత్వం కనీసం ప్రశ్నించడం కూడా మానివేసిందని విమర్శించారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావును రైతు పక్షపాతి అని పిలిచేవారని, కానీ నేడు వ్యాపారులకు తొత్తుగా ఉన్న బిజెపి వారిచే సెనగ రైతుల సమస్యలపై సలహాలు తెలుగుదేశం ప్రభుత్వానికి ఇవ్వటం పట్ల, ఆ పార్టీ ఏ స్థాయిలో దిగజారిందో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సెనగ పంట దిగుమతి పై దిగుమతి సుంకాలు పెంచి దేశీయ శనగ రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం నాయకులు టీవీ శేషయ్య, కృష్ణ, చెరుకూరి వాసు, సుబ్బారెడ్డి, సాలార్, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 13)

వయోవృద్ధులు, దివ్యాంగులు సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు, ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలో వయోవృద్ధులు, దివ్యాంగులకు సీనియర్ సిటిజన్ కార్డులు, పిఎంజెఎవై, యుడిఐడి కార్డులు మంత్రి స్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పిఎంజెఎవై తో 70 ఏళ్ళు దాటిన వృద్ధులందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా తీసుకొచ్చాం. వయోవృద్ధులకు, దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకే సీనియర్ సిటిజన్ కార్డులు, యూనిక్ డిజాబులిటీ ఐడి కార్డులు పంపిణీ చేస్తున్నామన్నారు. అర్హులైన వారు ఈ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల నిర్వాహణకు తీర్మానం

**చీమకుర్తి పట్టణ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం**





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 13)

పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గత 29 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం గురించి కార్యకర్తల సమావేశంలో యూనిట్ ఇన్చార్జులు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొని వారి సలహాలు సూచనలు తెలియజేశారు. పట్టణంలోని కొత్త సినిమా హాలు సెంటర్ వద్ద జనవరి 18వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కార్యనిర్వహణకు సంబంధించి వారి వారి సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, కందిమల్ల గంగారావు, రావిపాటి రాంబాబు, గొల్లపూడి కోటేశ్వరావు, షేక్ జానీ, మూలే పాపిరెడ్డి, సూరంపల్లి హనుమంతరావు, రామినేని యోగయ్య, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు గుడిపూడి అనిల్, టౌన్ సెక్రెటరీ అవనిగడ్డ శేషయ్య, ఎడ్లపల్లి సురేష్, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రయివేటు బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

**జిల్లా రవాణాశాఖ అధికారి శ్రీ చందన**



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 13)

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సులు ప్రయాణీకుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా రవాణాశాఖ అధికారి వై శ్రీ చందన మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్టీసి పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫేర్ మానిటరింగ్ టీమ్స్ ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. నిర్దేశించిన ఛార్జీల పై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24/7 హెల్ప్‌లైన్ నెంబర్ 9281607001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన 2 బస్సుల పై కేసులు నమోదు చేసి రూ.20 వేలు జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధన ఉల్లంఘించిన 19 బస్సులపై కేసులు నమోదు చేసి రూ.51 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీలు మరియు పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి తెలిపారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)

సంక్రాంతి సందర్భంగా ప్రకాశం, మార్కాపురం జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు శుభాకాంక్షలు తెలియజేసారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు తెలియజేసే పల్లెల పండుగగా సంక్రాంతి నిలుస్తుందన్నారు. బంధు మిత్రులు అందరిని కలుసుకుని కనువిందులు చేసే అందరి పండుగ సంక్రాంతి అన్నారు. రైతులకు పంటలు చేతికి వచ్చే కాలం అని, ఆనందాన్ని కుటుంబంతో పంచుకుని సంతోషించే వేడుక సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని, అభివృద్ధి, సంక్షేమంలో ప్రకాశం జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేలా సమిష్టి కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## పేకట రాయుళ్ళు అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 13)

మండలంలోని పల్లిపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను ఇంకోల్లు సిఐ రమణయ్య అధ్వర్యంలో దాడి చేసి అరెస్టు చేసినట్టు ఎస్ఐ ఎస్ రమేష్ తెలిపారు. పక్కా సమాచారం మేరకు మంగళవారం సిబ్బందితో దాడి చేసి వారిని పట్టుకుని, వారి నుంచి రొండు వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. వారి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ రమణయ్య, ఎస్ఐ ఎస్ రమేష్, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిపూడి వెస్ట్ అంగన్వాడి కేంద్రంలో సంక్రాంతి సంబరాలు



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జనవరి 13)

మండల కేంద్రమైన మర్రిపూడి వెస్ట్ అంగన్వాడి కేంద్రంలో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఐసిడిఎస్ అధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గులు, బొమ్మల కొలువులు, భోగిమంటలు ఆహ్లాదకరంగా నిర్వహించారు. ప్రధానంగా ముగ్గులతో తల్లులను పిల్లలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా తల్లులు, పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. అంగన్వాడి కార్యకర్తలు వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కేపీ హైమావతి, ఏ సుధేష్ణ, యు కామేశ్వరి, యం గ్రేసమ్మ, వి వెంకట నర్సమ్మ, ఒనుకూరి ప్రభావతి, ఆయా వెంకట నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## విశ్రాంత ఉద్యోగుల డైరీ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 13)

స్థానిక పొదిలి ఎస్‌టిఓ కార్యాలయం నందు మంగళవారం ఎస్‌టిఓ చంద్రశేఖర్ పొదిలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి మదార్ వలి కోశాధికారి సిహెచ్‌వి సుబ్బారావు జన విజ్ఞానం నివేదిక ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు, కన్వీనర్ దాసరి గురుస్వామి 2026 నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీవో చంద్రశేఖర్ రిటైర్డ్ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి పొదిలి తాలూకా కార్యదర్శి మదార్‌వలి మాట్లాడుతూ రిటైర్ అయిన ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ గ్రాడ్యుటీ సెలవు బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. గతంలో పదవీ విరమణ చేసిన రోజే గ్రాడ్యుటీ ప్రావిడెంట్ ఫండ్ కమ్యూనికేషన్ అందుకునేవారని ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేకపోవడం చాలా దారుణమని ఎప్పుడు వస్తాయో కూడా తెలియని అయోమయ పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి సబ్ ట్రెజరీ ఆఫీస్ సిబ్బంది కరీముల్లా, విశ్రాంత ఉద్యోగులు సుబ్బారావు, మోహన్‌రావు, జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల ఏర్పాటుతో రవాణా బద్వీడు - పెద్దారవీడు రోడ్డుకు ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన







**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 13)**

రహదారుల ఏర్పాటుతో రవాణా సులభతరంగా ఉంటుందని ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి జిల్లా అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. సోమవారం పెద్దారవీడు మండలంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా బద్వీడు గ్రామం నుంచి పెద్దారవీడు తార్రోడ్ కు మంజూరు చేసిన కోటి రూపాయల వర్క్ కు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజు అధికారి ఏఇ సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క శ్రీను యాదవ్, మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి, టీడీపీ గ్రామ నాయకులు కంచర్ల తిరిపాల్ గౌడ్, మండల నాయకులు కొండ గురవయ్య, సర్పంచ్ ఆకుమల్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాలంకయ్య, చిన్న కొండారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలుకు రైతులు తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 13)**

రైతులు పండించిన కందుల కొనుగోలుకు తప్పనిసరిగా వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండలంలోని కాటూరివారి పాలెం, కొత్తపాలెం గ్రామాలలో (పొదిలి 5) రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన కంది పంటను పరిశీలించారు. కాయ ఈగ నష్టము అనగా కాయ లోపల ఉన్న గింజలను ఈగ తినడం వలన లొట్టలు అయి నష్టం తీవ్రత ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నది కనుక మందుల పిచికారి సమయంలో చివరగా ప్రొఫీనోఫోస్ అనే మందును ఒక ఎకరానికి 300 ఎంఎల్ పిచికారి చేసి నివారించుకోవాలని తెలిపారు. అంతేకాకుండా రైతులు పండించిన కంది పంటను ప్రభుత్వ కేంద్రాల ద్వారా మద్దతు ధర రూ.8000ల కు రైతులు అమ్మకాలు చెయ్యాలంటే తప్పనిసరిగా మీ పరిధిలో ఉన్నటువంటి రైతు సేవ కేంద్రానికి వెళ్లి ముందుగా రిజిస్ట్రేషన్ ను నమోదు చేయించుకోవాలన్నారు. ఉద్యానవన అధికారి ధనలక్ష్మి మాట్లాడుతూ తమ శాఖ పరిధిలో గల అన్ని రకాల పథకాల పై రైతులకు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తన దృష్టి కేవలం అభివృద్ధి పైనే చిన్న తప్పులను భూతద్దంలో చూపించడం తగదు

**ప్రజలకోసం 24 గంటలూ పనిచేస్తా**
**చెరువుల రిపేర్లకు రూ.9 కోట్లు మంజూరు**
**మున్సిపాలిటీకి మరో రూ.5 కోట్లు మంజూరు**
**సిఎంఆర్ఎఫ్ ద్వారా 975 మందికి రూ.7.8 కోట్ల ఆర్థిక సహాయం**



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 13)**

కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను 24 గంటలు పని చేస్తున్నానని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 300 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్లుగా నియోజకవర్గంలో రోడ్లను గుంతలు లేకుండా 90 శాతం తీర్చిదిద్దామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు లాంటి హామీలన్నీ నెరవేర్చినట్లు చెప్పారు. నియోజకవర్గంలో పేదల ఆరోగ్యం కోసం ఇప్పటివరకు 975 మందికి 7.8 కోట్ల ముఖ్యమంత్రి సహాయ నిధి



ద్వారా ఆర్థిక సహాయాలు అందించామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారు కందుకూరు పర్యటనకు వచ్చి వెళ్ళగానే, పట్టణ అభివృద్ధి కోసం 5 కోట్ల రూపాయలు మంజూరు చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఇప్పటివరకు మునిసిపాలిటీ అభివృద్ధికి రూ.25 కోట్లు నిధులు వచ్చినట్లు తెలిపారు. అలాగే గతంలో దిత్వా, మంతా తుఫాను వల్ల దెబ్బతిన్న చెరువుల రిపేర్లకు రూ.9 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. రాళ్లపాడు రిజర్వాయర్ పైన కొత్తగా తారు రోడ్డు నిర్మాణం, ఇతర పనుల కోసం రూ.1.06 కోట్లు తాజాగా మంజూరయ్యాయని చెప్పారు. అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్, ఆయా శాఖల మంత్రులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న సమయంలో, అక్కడక్కడ చిన్న చిన్న పొరపాట్లు జరగడం సహజమేనని, వాటిని భూతద్దంలో చూపించడం తగదని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం తనకు సూచనలు సలహాలు అందించాలని మీడియా ప్రతినిధులకు ఆయన విజ్ఞప్తి చేశారు. వాటన్నిటిని కచ్చితంగా పరిశీలించి ప్రజల కోసం ఆచరణలో పెడతానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండలం టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, షేక్ రూబీ, నాదెళ్ల వెంకట రమణయ్య, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక పాల్గొన్నారు.

# డిజె ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆధ్వర్యంలో డిజి ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేసిన సంక్రాతి సంబరాలు సందర్భంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మంగళవారం మిని స్టేడియం నందు నిర్వహించిన ముగ్గులు పోటీలలో సుమారుగా 318 మంది పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు కుటుంబ సమేతంగా బహుమతులు అందజేశారు. అనంతరం వచ్చిన వారందరకి పండ్ల మొక్కలు ఉచితంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు పంపిణీ చేశారు. మొదటి బహుమతి వెండి పళ్లెం, ద్వితీయ బహుమతి సింగిల్ డోర్ ఫ్రిజ్, తృతీయ బహుమతి 32 ఇంచెస్ ఎల్ఈడి టీవీలు అందించారు.







## మైనార్టీ నాయకుడిని పరామర్శించిన ఎరిక్షన్ బాబు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 13)**

యర్రగొండపాలెంలో ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొంది ప్రస్తుతం యర్రగొండపాలెంలో కోలుకుంటున్న ముస్లిం మైనారిటీ నాయకులు మొగల్ కరిముల్లా బేగ్‌ని వారి నివాసంలో మంగళవారం యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ కన్వీనర్ చిట్యాల వెంగళరెడ్డి, మాజీ ఎంపీపీ మంత్రు నాయక్, మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్, వేగినాటి ఆత్మానంద, శ్రీనివాస్, పయ్యావుల ప్రసాద్, బోగోలు సుబ్బారెడ్డి (రెంటపల్లి), శనగ నారాయణరెడ్డి, తోట మహేష్ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 13)**

మండలంలోని అంగన్వాడీ కేంద్రల నందు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మండల ఐసీడీపీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ సుమలత మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.వారికి చైల్డ్ హెల్ప్ 1098, ఉమెన్ హెల్ప్‌లైన్ 181, ఎస్ఓఎస్ 112 వంటి టోల్ ఫ్రీ నెంబర్లు పై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని వారికి పోషకాహార లోపం, రక్తహీనత, బలహీనమైన బిడ్డలు పుడుతారని వారికి శారీరక ఎదుగుదల, మానసిక అభివృద్ధి వుండేలా చూడటం మన అందరికీ భాద్యత అని తల్లులు, కిషోర బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్ సుమలత, కార్యకర్తలు, తల్లులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో సంతోషాలను నింపాలి**
**ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 13)**

జిల్లా పోలీస్ సిబ్బందికి, ప్రజలకు ప్రకాశం జిల్లా ఎస్పీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి భోగభాగ్యాలను, సంక్రాంతి సుఖసంతోషాలను, కనుమ కమ్మని కనువిందులను అందించాలని, సంక్రాంతి పండుగను సుహృద్భావ వాతావరణంలో తెలుగు సంస్కృతి సాంప్రదాయాల మేల వింపుతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ జరుపుకోవాలన్నారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన క్రాంతులను, సంతోషాలను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## చీమకుర్తి పట్టణ జనసేన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ







**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 13)**

చీమకుర్తి మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర జనసేన పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లపు శివప్రసాద్, టౌన్ అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, మండల ఉపాధ్యక్షులు ముత్యాల సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంగిశెట్టి బ్రహ్మయ్య, పట్టణ కార్యదర్శి ఇజ్జగిరి ఘన, మోరపాకుల శివకృష్ణ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com